మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

## ఆస్పిరేషనల్ బ్లాక్‌ల అభివృద్ధికి కృషి చేయండి




3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 29 | శనివారం | 28 - 06 - 2025 | పేజీలు: 8 | వెల: 4




## విజయవాడలో..
# టూరిజం కాన్‌క్లేవ్

- రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- బాబా రామ్‌దేవ్‌తో కలిసి క్యారవాన్లను ప్రారంభించిన సీఎం
- టూరిజం రంగంలో రూ. 10,039 కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం
- విశాఖ, అమరావతి, తిరుపతిలో కొత్త హెటళ్ల నిర్మాణానికి ఒప్పందాలు

మన గళం, విజయవాడ : సామాన్యులకు అందుబాటులో ఉండేలా కార్వాన్ పర్యాటకం ఉండాలని టూరిజం కాన్‌క్లేవ్ నిర్వాహకులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. శుక్రవారం విజయ వాడలోని ఒక హెూటల్‌లో జీఎఫ్‌ఎస్‌టీ టూరి జం కాన్‌క్లేవ్ జరిగింది. ఈ సదస్సుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నడిచే హెూటల్ రూములతో రూపొందించిన కార్వా న్‌ను ప్రముఖ యోగా గురువు బాబా రామ్ దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారం భించారు. అనంతరం కార్వాన్‌లను వారు పరిశీలించారు. పర్యాటక రంగంలో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఈ టూరి జం కాన్‌క్లేవ్ జరుగుతోంది. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదాను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సంగతి తెలిసిందే. ఇక ఈ కాన్‌క్లేవ్ వేదికగా.. సీఎం చంద్రబాబు సమక్షంలో రూ.10, 039 కోట్ల విలువైన పెట్టుబడులపై రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే పర్యాటకుల కోసం విశాఖపట్నం, రాజధాని అమరావతి, ప్రముఖ



2 లో..



## అమెరికా ప్రభుత్వానికి
# హెచ్చరిక

### ప్రపంచ ఆరోగ్య నిధుల కోతపై బిల్ గేట్స్ తీవ్ర ఆందోళన

మన గళం డెస్క్ : మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ అమెరికా ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్రమైన హెచ్చరికలు చేశారు. ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు అమెరికా ప్రభుత్వం నిధులలో కోత విధించడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో

2 లో..

## లా కాలేజీ విద్యార్థినిపై
# అత్యాచారం



మన గళం, కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో మళ్లీ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. దక్షిణ కోల్‌కతా కస్బా ఏరియాలోని లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరగడం సంచలనమైంది. దీంతో మరోసారి రాష్ట్రంలోని విద్యా సంస్థలలో విద్యార్థుల భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కాలేజీ మాజీ విద్యార్థితో పాటు, ప్రస్తుతం కాలేజీలో చదువుతున్న మరో ఇద్దరు

2లో..

## విజయనగరం జిల్లాలో పతంజలి కంపెనీ



- 172 ఎకరాల విస్తీర్ణంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నామన్న రాందేవ్ బాబా

మన గళం, విశాఖపట్నం : ప్రసిద్ధ యోగా గురువు బాబా రాందేవ్ నేతృత్వంలోని పతంజలి ఆయుర్వేద సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులకు శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లాలో వందల కోట్ల రూపాయల వ్యయంతో భారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. సంస్థ వ్యవస్థాపకులు బాబా రాందేవ్ స్వయంగా జిల్లాలో పర్యటించి, పరిశ్రమ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. విజయనగరం జిల్లా, కొత్తవలస మండలంలోని చినరావుపల్లి గ్రామంలో 172 ఎకరాల విస్తీర్ణంలో ఈ

2 లో..

# జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు



మన గళం, పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై

2 లో..

## ఎయిర్ ఇండియా విమానానికి
# బాంబు బెదిరింపు!




- విమానం క్యాబిన్‌లో టిష్యూ పేపర్‌పై సందేశం గుర్తింపు
- వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టిన అధికారులు

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ రోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. ఎయిర్ ఇండియా విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన ఓ బెదిరింపుతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టగా, అది బూటకపు బెదిరింపని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... ఢిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 3 వద్ద ఉన్న ఎయిర్ ఇండియా విమానంలోని క్యాబిన్‌లో సిబ్బందికి ఓ టిష్యూ పేపర్ లభించింది. దానిపై "ఎయిర్ ఇండియా 2948 ఏ3లో బాంబు ఉంది" అని రాసి ఉండటాన్ని గమనించిన సిబ్బంది, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపు సందేశంతో విమానాశ్రయ భద్రతా అధికారులు వెంటనే

2 లో..

# సీఎం సూచనలతోనే ముందుకు

- యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు
- ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు అవకాశం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



మన గళం, అమరావతి : రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని 20 శాతానికి తీసుకెళ్లి.. సీఎం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను నెరవేరుస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలో జీఎఫ్‌ఎస్‌టీ టూరిజం కాంక్లేవ్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పూర్తి నిరాదరణకు గురైందని విమర్శించారు. గత ప్రభుత్వ విషాద ఛాయలు మళ్లీ పునరావృతం కాకుండా చేస్తామని తెలిపారు. ఈ రంగంలో ఆకాశమే హద్దు - అవకాశాలు వదలొద్దు అన్న సీఎం సూచనలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

2 లో..

## నవ వధువుపై సామూహిక
# అత్యాచారా ప్రయత్నం



మన గళం, అమరావతి : ఇటీవల కాలంలో రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్నాయి. ఆడ, మడ తేడా లేకుండా నేరాలకు పాల్పడుతున్నారు. కొందరు మహిళలు ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తలను హత్య చేస్తుంటే.. కొందరు కామాందులు మాత్రం.. అమ్మాయిలు ఒంటరిగా కనిపిస్తే చాలు తమ వక్రబుద్ధి చూపిస్తున్నారు. వారిపై పడి బలవంతంగా తమ కామకోరికలను తీర్చుకుంటున్నారు. తాజాగా అలాంటి ఘటనే పడ్నాడు జిల్లాలో వెలుగు చూసింది. పెళ్లై కాళ్లకు పారాని కూడా ఆరకముందే ఓ నవవధువుపై ముగ్గురు కామాందులు ఆత్యాచారానికి యత్నించారు. వివరాల్లోకి వెలితే.. బాధితురాలు అయిన మహిళకు ఇటీవలే వివాహం జరిగింది. అయితే భర్తతో పాటు ఇంట్లో వాళ్లు పనికి వెళ్లడంతో బాధిత మహిళ ఒక్కతే ఇంట్లో ఉంది. ఆది గమనించిన ముగ్గురు వ్యక్తులు తమ వక్రబుద్ధికి పనిచెప్పారు. బాధిత

2లో..

# అమెరికా ప్రభుత్వానికి హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన 25 ఏళ్ల ప్రపంచ ఆరోగ్య రంగ అనుభవంతో ఈ వాస్తవాలను వివరిస్తున్నానని స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు అమెరికా సహాయాన్ని తగ్గించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రఖ్యాత వైద్య పత్రిక 'లాన్సెట్' ప్రచురించిన ఒక అధ్యయనాన్ని బిల్ గేట్స్ ఉటంకించారు. ఈ నిధుల కోత ఇలాగే కొనసాగితే, 2040 నాటికి అదనంగా 80 లక్షల మంది చిన్నారులు ఐదేళ్లలోపే మరణించే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం తేల్చిందని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తెలిపారు. "80 లక్షల సంఖ్య ఎంత పెద్దదో చెప్పాలంటే.. కాలిఫోర్నియా, టెక్సాస్, ఫ్లోరిడా, న్యూయార్క్, పెన్సిల్వేనియా, ఒహియో రాష్ట్రాల్లోని మొత్తం చిన్నారుల సంఖ్యతో ఇది సమానం" అని ఆయన పోల్చి చెప్పారు. ప్రపంచ ఆరోగ్య రంగంలో తాను గత 25 ఏళ్లుగా పనిచేస్తున్నానని, ఈ రంగంలో తనకు సాఫ్ట్‌వేర్ రంగంతో సమానమైన పరిజ్ఞానం ఉందని బిల్ గేట్స్ అన్నారు. "అమెరికా, ఇతర ప్రభుత్వాలు హఠాత్తుగా తమ సహాయ నిధులను నిలిపివేస్తే, మరింత మంది చిన్నారులు చనిపోతారనేది నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచ ఆరోగ్య సహాయం ఎన్నో ప్రాణాలను కాపాడుతుంది. ఎలాంటి ప్రణాళిక లేకుండా ఆ సహాయాన్ని ఉపసంహరించుకుంటే, ప్రాణనష్టం జరిగి తీరుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. తన గేట్స్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచస్థాయి శాస్త్రవేత్తలు, ప్రజారోగ్య నిపుణులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. నిధుల కోత ప్రభావం ఇప్పటికే క్షేత్రస్థాయిలో కనిపిస్తోందని బిల్ గేట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాను నైజీరియా, ఇథియోపియా దేశాల్లో పర్యటించానని, అక్కడ క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మలేరియా నివారణ కార్యక్రమాలు మందగించడాన్ని స్వయంగా చూశానని తెలిపారు. ప్రాణాలను కాపాడే మందుల పంపిణీలో కూడా జాప్యం జరుగుతోందని ఆయన వివరించారు.

# విద్యార్థినిపై అత్యాచారం

మొదటి పేజీ తరువాయి



విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. సంఘటన వివరాల ప్రకారం, జూన్ 25వ తేదీ రాత్రి 7.30-8.50 గంటల మధ్య కస్బా లా కాలేజీ క్యాంపస్‌లో సామూహిక అత్యాచార ఘటన చోటుచేసుకుంది. దీనిపై బాధిత విద్యార్థిని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ముగ్గురు అనుమానితులను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనపై విచారణను ప్రారంభించిన పోలీసులు మరింత సమాచారం కోసం కాలేజీ ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. కాలేజీ యాజమాన్యం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో వివిధ వర్గాల ప్రజల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు!

మొదటి పేజీ తరువాయి




రంగంలోకి దిగారు. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీతో పాటు విమానంలోని ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంటల తరబడి సాగిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో ఇది ఎవరో ఆకతాయిలు చేసిన పనిగా అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, టిష్యూ పేపర్‌పై సందేశం రాసిందెవరనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కాలంలో విమానాలకు, విమానాశ్రయాలకు ఇలాంటి బెదిరింపులు ఎక్కువ కావడం ఆందోళన కలిగిస్తోంది.

# జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు




నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది. కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# విజయనగరం జిల్లాలో పతంజలి కంపెనీ

మొదటి పేజీ తరువాయి

పరిశ్రమను నెలకొల్పనున్నట్లు బాబా రాందేవ్ మీడియాకు వివరించారు. ఇక్కడ భారీ స్థాయిలో ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వందల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బాబా రాందేవ్ 'దూరదృష్టి గల నాయకుడు' (విజనరీ లీడర్) అని ప్రశంసించారు. ఆయన నాయకత్వ పటిమ, సహకారం వల్లే ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో కలిసి ఈ ప్రణాళికను ముందుకు తీసుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. పతంజలి వంటి జాతీయ స్థాయి సంస్థ విజయనగరం జిల్లాలో భారీ పరిశ్రమను స్థాపించడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుతో వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు



మెరుగుపడతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం సూచనలతోనే ముందుకు

ఈ రంగం ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు అవకాశం ఉన్న రంగమన్నారు. 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం పర్యాటకాభివృద్ధికి అద్భుత అవకాశమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. 2029కి 25 మిలియన్ ఉద్యోగాలు సృష్టించాలని... 2.42 లక్షల కోట్లు పర్యాటకం ద్వారా దేశానికి వస్తోందని కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి సుమన్ బిల్లా తెలిపారు. పర్యాటక రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 75 కొత్త విమానాశ్రయాలు దేశంలో నిర్మితం అయ్యాయని.. ఇండిగో, టాటాల సంస్థలే 1000కి పైగా విమానాలు నడుపుతున్నాయని చెప్పారు. మనం ఇంకా 5 శాతంగానే పర్యాటకం ఉండడానికి కారణాలు ఏమిటన్నది విశ్లేషించుకోవాలని అన్నారు.



దేశంలో 250 కోట్ల మంది ప్రయాణాలు చేస్తున్నారని.. అందులో 47 కోట్ల మంది హెూటళ్లు, షాపింగ్ కోసం పర్యాటకానికి వస్తున్నారని చెప్పారు. ఈ సంఖ్య పెద్దదే అయినా ఇంకా పెంచుకోవాల్సి ఉందన్నారు. 2.7 కోట్ల మంది భారతీయులు విదేశాలకు వెళ్తుంటే 1.9 కోట్ల మంది విదేశాల నుంచి వస్తున్నారన్నారు. ఇంత మంది భారతీయులను దేశంలోని పర్యాటక ప్రాంతాలకు మళ్లిస్తే సంపద పెరిగినట్టే అని పేర్కొన్నారు. ఇంత మంది పర్యాటకులను ఆకట్టుకోవాలంటే బ్రాండెడ్, అన్ బ్రాండెడ్ హెూటల్ గదులు పెరగాల్సి ఉందన్నారు. 2029 నాటికల్లా ఈ సామర్థ్యం మూడు రెట్లకు పెరగాల్సి ఉందని.. మరిన్ని పెట్టుబడులు పర్యాటక రంగంలో హెూటల్ బిజినెస్‌లో పెరగాలన్నారు. 15 ప్రాంతాలు అభివృద్ధి చేయాలని జాతీయ స్థాయిలో ప్రణాళిక చేశామని.. తద్వారా మౌలిక సదుపాయాలు పెంచేందుకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఏపీలో చాలా ఉన్నాయని.. బౌద్ధ క్షేత్రాలు, ఎకో టూరిజం, బీచ్‌లు ఉన్నాయని, కోనసీమ, అరకు, పాపికొండలు లాంటి ప్రాంతాలను చాలా అభివృద్ధి చేయాల్సి ఉందని సుమన్ బిల్లా పేర్కొన్నారు.

# నవ వధువుపై సామూహిక అత్యాచారా ప్రయత్నం

మహిళ ఇంట్లోకి బలవంతంగా చొరబడి.. ఆమెను బంధించారు. తర్వాత ఒకరు వీడియో తీస్తుండగా మరో ఇద్దరు ఆమెపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారు. అప్పుడే ఆమె భర్త ఇంటికి రావడంతో సీన్ రివర్స్ అయ్యింది. బాధిత మహిళ భర్త ఇంటికి రావడాన్ని గమనించిన ముగ్గురు నిందితులు అతనిపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో స్థానికులు కూడా ఈ దాడిని గమనించడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. దీంతో తనకు జరిగిన అవమానాన్ని భరించలేక పోయిన బాధితురాలు మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించింది. అది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం సదురు మహిళ హాస్పిట్‌లో చికిత్స పొందుతుంది. ఇక బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. స్థానికంగా సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు.

# విజయవాడలో ఘనంగా టూరిజం కాన్‌క్లేవ్

ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో కొత్తగా హెూటళ్ల నిర్మాణం కోసం ఒప్పందాలు చేసుకో నున్నారు. ఈ కాన్‌క్లేవ్‌లో రాష్ట్ర పర్యాటక రంగంపై వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పలువురు పారిశ్రామిక వేత్తలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానికి, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హెూటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచరోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు.

హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. సనాతన ధర్మంలో



వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హెూప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హార్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

# గుడివాడ కోర్టుకు కొడాలి నాని



మన గళం, కృష్ణాజిల్లా (గుడివాడ): సుదీర్ఘ విరామం తర్వాత గుడివాడలో మాజీమంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని ప్రత్యక్షమయ్యాడు. ఓ కేసులో ముందస్తు (యాంటిసిపేటరీ) బెయిల్ కోసం ఇవాళ(శుక్రవారం) గుడివాడ కోర్టుకు ఆయన హాజరయ్యారు. అయితే.. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై దాడి కేసులో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు కొడాలి నాని దరఖాస్తు చేసుకున్నారు. కింద కోర్టులో బెయిల్ తీసుకోవాలన్నహైకోర్టు ఆదేశాలతో ష్యూరిటీ పత్రాలు సమర్పించేందుకు గుడివాడ కోర్టుకు కొడాలి నాని హాజరయ్యారు. ఆ కేసులో బెయిల్‌పై 16 మంది అనుచరులు విడుదలయ్యారు.

# సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి


- ఈ నెల 30 వ తేదీ నాటికి బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




మనగళం, కర్నూలు,ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ, సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం సచివాలయ ఉద్యోగుల బదిలీల బదిలీల అంశం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 28, 29 వ తేదీలలో సచివాలయ ఉద్యోగులకి కౌన్సిలింగ్ నిర్వహించి, 30 వ తేది నాటికి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.... ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన వారికి ఖచ్చితంగా బదిలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వికలాంగులు, వితంతువులు, స్పౌజ్ కేసులకు సంబంధించి జి.ఓ.ఎం.ఎస్.నెం.4,5 ప్రకారం రిక్వెస్ట్ బదిలీలను చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బదిలీల ప్రక్రియలో ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. అనంతరం ఆయా శాఖల అధికారులతో మాట్లాడి బదిలీలకు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డీఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ రామచంద్రా రెడ్డి, డి ఎం హెచ్ ఓ శాంతి కళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి కృషి చేయండి




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలలో గుర్తించబడిన ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధి కృషి చేయాలి అని నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీ నీతి ఆయోగ్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ను నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ.వో మాట్లాడుతూ... దేశంలో గుర్తించిన 329 జిల్లాలలోని 500 ఆస్పిరేషనల్ బ్లాక్ లను జిల్లా కలెక్టర్లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వ్యవసాయం , విద్య , నీటి సౌకర్యాలు , స్కిల్ డెవలప్మెంట్ , పోషకాహారం అందించడం , అంగన్వాడీ కేంద్రాలు మొదలగు వాటిని వెంటనే అభివృద్ధి చేయాలని ఆదేశించారు. గుర్తించబడిన బ్లాక్ లలో అన్ని మౌలిక సౌకర్యాలు సంతృప్తి స్థాయికి వరకు కల్పించే చర్యలు తీసుకోవాలని వాటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలియజేశారు. సరికొత్త ఆలోచనలతో అభివృద్ధికి తీసుకునే చర్యల నివేదికలు పంపినట్లయితే వాటిని పరిశీలించి , ఆమోదంచి నిధులు సమకూర్చడం జరుగుతుందని , వీటి ద్వారా బ్లాకులు మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆస్పిరేషన్ జిల్లాల డెల్టా ర్యాంక్స్ ను ప్రకటించారు. భవిష్యత్తులో నెలవారి మరియు త్రైమాసిక ర్యాంకులు , అవార్డులు ప్రకటిస్తామని ఇందులో రెండున్నర కోట్ల రూపాయలు మరియు మూడు కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలు ఉంటాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్లాక్ ల అభివృద్ధికి సంపూర్ణంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి గీతాంజలి గుప్తా అడిషనల్ సెక్రటరీ నీతి ఆయోగ్ , నీతి ఆయోగ్ మెంబర్ వినోద్ కుమార్ పాల్ పాల్గొని పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చేలా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు నీతి ఆయోగ్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీఈవో శామ్యూల్ పాల్, ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, ఐ సి డి ఎస్ పిడి నిర్మల, డిడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాస రావు, జిల్లా అస్పిరేషనల్ బ్లాక్స్ మండల కోఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా పగిడాల అమానుల్ల



మన గళం,కర్నూలు పాతబస్తీ : రాష్ట్ర కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా పగిడాల అమనుల్ల నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు శాలిదాదా గాంధీ అమనుల్ల ని రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శుక్రవారం నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు అమన్ గారికి అందజేశారు. అనంతరం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ యువకుడు న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న పగిడాల అమానుల్లను ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సెల్ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషిస్తున్నామనీ కాంగ్రెస్ పార్టీకి కావాల్సింది యువ సైనికులు ఆ సైనికులలో భాగంగానే అమనుల్ల ఉన్నాడని పార్టీని బలోపేతం చేస్తాడని నమ్ముతున్నామని ఈ దేశానికి పట్టిన చీడ బిజెపి పార్టీ అని దేశాన్ని భ్రష్టు పట్టిస్తూ మన దేశాన్ని అధికారం కోసమే పాలిస్తున్నారనీ ప్రజల పాలన సాగించడం లేదు. ప్రహల్గాంలో జరిగిన సంఘటనను గొప్పగా చెబుతున్నారని ఆదాడి చేశాం, ఈ దాడి చేశాం పహాల్గాం లో జరిగిన దాడుల్లో పాల్గొన్న వారిని ఒక్కరిని అయినా అరెస్టు చేశారా ఒక్కరిని అయిన చంపారా, ఒక్కరిని కూడా పట్టుకోలేదు అని ప్రశ్నించారు. దాడి చేస్తున్నాం అని చెప్పి చేశారు అంటే అక్కడ దాడి చేస్తున్న మీరు అంతా ఖాళీ చేయండి మేము ఊరికే దాడి చేసి ప్రచారం చేసుకుంటాం అది స్వయంగా మీరే ఒప్పుకున్నారు. మేము అక్కడ దాడి చేస్తాం అని మోడీ ప్రభుత్వం ఇక ట్రంపు గారు చేసింది అందరికీ తెలిసిందే అందుకే అన్నారు మా నాయకుడు రాహుల్ గాంధీ గారని, నరేంద్ర సరెండర్ అని ట్రంప్ యుద్ధం ఆపు అంటే ఆపేశారు. మన దేశంలో దాడులు జరిపి ప్రజలను చంపితే కూడా పాకిస్తాన్ పైన ఎలాంటి చర్య లేదు విచారణ మాత్రమే చేశారు. రేపు ఎన్నికల్లో పనికొస్తాయి అని దాడులు చేయడం అవి సాధించినట్టు చెప్పుకోవడం ప్రజలను నమ్మించడమే అని ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదనీ తల్లికి వందనం ఇచ్చావు జగన్ చేసింది చంద్రబాబు చేస్తున్నారు జగన్ ఇచ్చింది 13 వేలు ఇచ్చాడు, చంద్రబాబు ఇచ్చింది 13 వేలే ఇచ్చాడు తేడా ఏమీ ఉంది అని ప్రశ్నించాడు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వచ్చిన వారంలో ఉచిత బస్సు ప్రకటించాం రాష్ట్రమంతా దాన్ని కాపీ కొట్టావు. ఇప్పుడేమంటావ్ ఇప్పటివరకు ఇవ్వలేదు ఇస్తే కూడా జిల్లా వరకే అంటున్నావ్ ఇస్తే రాష్ట్రమంతా ఇవ్వు ఇది మహిళలకు ఉచిత బస్సు అవుతుంది కాబట్టి వెంటనే ఉచిత బస్సు హామీని అమలు చేయాలని, జగన్ చేసే దానికి, చంద్రబాబు చేసిన దానికి పెద్ద తేడా లేదు అప్పుడు డబ్బు పెట్టి ఇసుక కొన్నాం ఇప్పుడు డబ్బు పెట్టి ఇసుక కొంటున్నాం ఉచితంగా ఏదీ లేదు అప్పుడు ట్రాక్టర్ 4,500, ఇప్పుడు 4500 పెట్టుకుంటున్నాం అప్పుడు గత ప్రభుత్వం జేబులోకి వెళ్తున్నాయి, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్ళ జోబులోకి వెళ్తున్నాయి అని సుధాకర్ బాబు గారు ప్రశ్నించారు. అమనుల్ల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే కచ్చితంగా ఫలితం దక్కుతుందనీ నాకు ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందనీ నాకు సహకరించిన ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారికి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రెసిడెంట్ దాదాగాంధీ గారికి, సుధాకర్ బాబు గారికి, బాబురావు గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. నేను చేసే కార్యక్రమాలు మైనార్టీ ముస్లింలను బలోపేతం చేయాలని చాలావరకు ముస్లింలు చదువుకొని కూడా పనులకు వెళ్తున్నారు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దాలని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలనుకున్నాం కేంద్ర ప్రభుత్వం మైనార్టీల మీద చిన్నచూపు చూస్తుందని దీనిని తీవ్రంగా ఖండిస్తు, కాంగ్రెస్ పార్టీని బలోపితం చేస్తాం రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే మా లక్ష్యం అని అమానుల్లా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్టియుసి ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, డిసిసి మాజీ కార్యదర్శి అబ్దుల్ హై, ఐ ఎన్ టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (యన్క్యాప్) పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన నగరంలో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. యన్క్యాప్ కార్యక్రమం ద్వారా సుంకేసుల రోడ్డు, మద్దూర్ నగర్, బి.క్యాంపు పోస్ట్ ఆఫీస్ నుండి సి.క్యాంపు టిటిడి కళ్యాణ మండపం వరకు, బి.క్యాంపు విజ్ఞాన్ మందిర్ ప్రాంతాల్లో రహదారి ఇరువైపులా ఖాళీ ప్రదేశాలపై రహదారుల నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు, కిమ్స్ ఆస్పత్రి రహదారిలో విభాగినిల్లో మొక్కలు నాటుట, సుద్దవాగు పూడికతీత పనులు పూర్తి చేయవల్సిన పనులను కమిషనర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, మనోహర్ రెడ్డి, నరేష్, బిల్డింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, ట్రైనీ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




మన గళం,కర్నూలు సిటి : జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు పిలుపునిచ్చారు సిఐటియు కార్యాలయం స్థానిక కార్మిక కర్షక భవన్ నందు సమ్మెకు సంబంధించిన స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో లేబర్ కోడ్ ను పార్లమెంటులో ఆమోదించుకోవడం జరిగిందని మరికొన్ని లేబర్ కోడ్ లను 2022లో ఆమోదింప చేసుకున్నారని వాటిని అమలు చేయడం కోసం శత విధాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి ఒత్తిడి పెరిగిపోతున్నదని అన్నారు మన రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ మహిళలను రాత్రి షిఫ్టులో పనిచేస్తూ మంత్రివర్గ ఆమోదం తీసుకుందని తెలిపారు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఒత్తిడి చేస్తున్నప్పటికీ కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేయకుండా కార్మికులకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు ఇప్పటివరకు అమలు చేయకుండా ఉండడానికి కార్మికుల ఐక్యంగా పోరాటాలు నిర్వహించడమే కారణమని లేబర్ కోడ్ లు కేంద్ర ప్రభుత్వం వెనక తీసుకునేంతవరకు కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని అన్నారు లేబర్ కోడ్లు కనుక అమలు జరిగితే కార్మికులు కట్టు బానిసలుగా మారిపోతారని అన్నారు లేబర్ కోడ్లను ఎదుర్కోవడానికి ఏకైక మార్గం పోరాటాలను ఉధృతం చేయడమేనని తెలిపారు సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి సాయిబాబా అధ్యక్షులు నరసింహులు న్యూ సిటీ నాయకులు రాముడు సుధాకరప్ప ప్రభాకర్ వెంకటేశ్వర్లు ఏసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ఊయల సేవ



మనగళం శ్రీశైలం: లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (27.06.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# ఐఐటీ బాంబేలో సీటు సంపాదించిన నంద్యాల విద్యార్థి ఆరవేటి శబరీష్..



మన గళం బనగానపల్లె : రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో నంద్యాల పట్టణానికి చెందిన దివ్యాంగ విద్యార్థి ఆరవేటి శబరీష్ ప్రతిష్టాత్మక ఐఐటీ బాంబేలో సీటు దక్కించుకున్నాడు. నంద్యాల పట్టణానికి చెందిన ఆరవేటి కృష్ణమూర్తి, ఆరవేటి పుష్పావతి దేవిల కుమారుడైన ఆరవేటి శబరీష్ జేఈఈ అడ్వాన్స్‌లో పీహెచ్‌సీ కోటాలో ఆలిండియా 3 ర్యాంక్ సాధించాడు. కాని ఇంటర్‌లో 5 సబ్జెక్టులు కాగా అతడి శారీరక పరిస్థితిని గమనించిన ఇంటర్ అకాడమీ 4 సబ్జెక్టులు చదివేందుకు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. అయితే ఐఐటీలో ర్యాంకు వచ్చినా ఆ విద్యార్థి 5 సబ్జెక్టులు చదవలేదనే కారణంతో సీటు ఇచ్చేందుకు ఐఐటీ బోర్డు నిరాకరించింది. ఈ విషయంపై శబరీష్ తల్లిదండ్రుల అభ్యర్థనతో వెంటనే స్పందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున సంప్రదింపులు జరపడంతో ఎట్టకేలకు శబరీష్‌కు ఐఐటీ బాంబేలో సీటు ఇచ్చేందుకు బోర్డు అంగీకరిచింది. దీంతో శుక్రవారం నాడు శబరీష్‌తో పాటు అతడి తల్లిదండ్రులు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి శబరీష్‌ను అభినందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఐఐటీలో బాగా చదువుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
జనరల్ న్యూస్
శనివారం
28 - 06 - 2025


# కాల్వలు నిర్మించాలి



మన గళం,కల్లూరు : కొత్తకాలువలు నిర్మించాలని మరియు కొన్ని కాలువలను సరి చేయాలని. యిక్కడి ప్రజల ఆరోగ్యాలు కార్మికుల ఆరోగ్యాలు కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్ పరిధిలో చెన్నమ్మ సర్కిల్ నుండి ముజఫర్ నగర్ పోవడానికి దారిలో భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఎస్టేట్ పోవు మార్గంలో కాలువలు లేక మురుగునీరు రోడ్డు మీదకు వచ్చి కుంటల మారింది ఇక్కడ దుర్గంధం వెదజల్లుతుంది ఈ మార్గం లో నడవడం నేను కూడా దాడి సరిగ్గా లేదు ఒకవైపు మురికి కుంట మరి వైపు మురుగు నీరు నిలిచిందని ఇక్కడ కార్మికులు వ్యాపారస్తులు ఇంకా వివిధ రకాలుగా అక్కడ జీవనం సాగించేవారు ఆ మార్గం గుండా పోవటము రావటము జరుగుతుందని ఆ సందర్భంలో టూ వీలర్ మీద పోయేవాళ్లు కిందపడే దెబ్బలు తగిలించుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని మరి కొన్ని సందర్భాల్లో ఆ కుంటలో పశువులు ఇరుక్కుపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని మురు గునీరు జనం మీద పడటం జరుగుతుందని ఆ మురుగునీరు బట్టలు మీద పడటం అలాగే కొన్ని సందర్భాలలో ఆ నీరు పడినప్పుడు చర్మం మీద దురదలు చర్మవ్యాధులు ఇతర వ్యాధులు రావడానికి కారణం అవుతున్నాయిని ఇక్కడ మురుగునీరు పోవడానికి పాతకాలవలు సరిచేసి మరియు కొత్త కాలువలు నిర్మించి ఇక్కడ పని చేస్తూ జీవిస్తున్న వారి (ప్రజల)ఆరోగ్యాలు కాపాడాలని దంభోళంశ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు రామాంజనేయులు రబియా మరియు కృష్ణ నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



మన గళం,నందవరం : మండల కేంద్రమైన నందవరంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న పులకుర్తి రాముడు భార్య గోవిందమ్మ కుటుంబాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు భరించలేక తట్టుకోలేక వ్యవసాయ పంటలు సరిగా పండక తరచుగా నష్టపోతు ఉండడం వలన అప్పుల భారం పెరిగింది ఆదుకోవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వలన దేశంలో చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని మరియుచనిపోయిన పులకుర్తి రాముని భార్య గోవిందమ్మ కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామలింగడు మునియప్ప నల్లన అనుమంతు రైతులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గం లో బీజేపీ 11 సంవత్సరాల సేవ, సుపరిపాలనని ప్రతి గ్రామానికి ప్రతి వ్యక్తి కీ తెలియజేస్తాం





మన గళండోన్ భారత ప్రధాని నరేంద్ర మోడీ సేవ, సుపరిపాలన 11సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలన కార్యక్రమలు రాష్ట్ర పార్టీ కీ జిల్లా పార్టీ కీ ఇచ్చింది, అందు లో భాగంగా డోన్ నియోజకవర్గం లోని దోరేపల్లె, లక్షుమ్ పల్లె, మల్లెమ్ పల్లె, బొంతురాళ్ళ, వెంకటాపురం, గుమ్మకొండ గ్రామాలలో పర్యటించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, వారు పల్లెల్లో పర్యటన చేస్తూ నరేంద్ర మోడీ కర పత్రాలు పంచుతూ దేశం కోసం నిరంతరం పాటుపడే పార్టీ బీజేపీ పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోడీ 140కోట్ల జనం కోసం ఒక సైనికుడి లా నిరంతరం సేవ చేస్తూ, దేశం అభివృద్ధి కోసం పాటు పడే మహోన్నత వ్యక్తి మన ప్రధాని అని కొనియాడారు.గ్రామాలలో రైతులతో మాట్లాడుతు 2014కు ముందు 2025మధ్య దేశం ఎంత అభివృద్ధి చెందింది అనే విషయాలు వివరించిన బీజేపీ నాయకులు, ఈ పర్యటన లో భారత ప్రధాని నరేంద్ర మోడీ గురించి వారి పాలన గురించి ప్రజల కు తెలియ జేయడం చాలా సంతోషం గా ఉంది అని పేదల సంక్షేమము కోసం మోడీ ప్రభుత్వం ఉచితంగా బియ్యం, ఉచితంగా కరోనా వ్యాక్సిన్, ప్రజల ఆరోగ్యం కోసం ఆయుసుస్మాన్ భారత్ కార్డు, రైతులకు కిసాన్ సమ్మాన్ నిది కింద సంవత్సరానికి 6000రూపాయలు పెట్టుబడి సాయం, పేద లకు గృహనిర్మాణాలు,వ్యవసాయ పరికరాలపై సపసిడిలు ఇస్తుంది అన్నారు,ఇలా అనేక కార్యక్రమలు చేస్తుంది మోడీ ప్రభుత్వం అన్నారు,ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు హరి నాయుడు, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివశంకర్ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతగా పనిచేయాలి

- స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యక్రమాలలో మెరుగైన ఫలితాలు సాధించాలి
- పిఆర్ వన్ యాప్ లో సరైన డేటాను నమోదు చేయండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతయుతంగా పనిచేయాలని ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2025 పై ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలకు ఒకరోజు జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను పారిశుధ్యపరంగా పరిశుభ్రంగా ఉండేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షణ టీమ్స్ రావడం జరుగుతోందన్నారు. అకడమిక్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గ్రామాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్న గ్రామాలకు ర్యాంకులు కేటాయిస్తారని చెప్పారు. అందుకు ఐఐఎంఎస్ డేటా నుండి వారు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ అంశాలపై నిర్వహిస్తున్న కార్యకలాపాలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిశుభ్రతను బట్టి మార్కులు నిర్ణయించడం జరుగుతోందన్నారు. గ్రామంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంత మార్కెట్లు, అంగన్వాడీ, పాఠశాలలు, ఎక్కువ జన సమూహాలు ఉండే ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డిలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల ఫోటోలను వెక్టార్ హైజీన్ యాప్ లో ఆశా, ఎఎన్ఎంలు అప్లోడ్ చేయగానే, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వెంటనే చెత్తను క్లియర్ చేయాలని సదరు అంశాన్ని కూడా ఆశా, ఎఎన్ఎంలు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా వర్షాకాలంలో డయేరియా ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ సర్వే, గ్రామ సచివాలయ సర్వేలపై ముఖ్యమంత్రి నేరుగా సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. జిల్లా, మండలంలో నిర్వహించే సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనంకు సంబంధించి వస్తున్న దరఖాస్తులను నేరుగా ఎంపిడిఓలు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూడాలన్నారు. వైద్య సహాయం, ఆర్థిక సహాయం కోసం ప్రజలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి పంపాలని, వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ లలితా బాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిఎల్పిఓ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

– పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎండి రఫీ




మన గళం,ఎమ్మిగనూరు : ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు.శుక్రవారంనాడు స్థానిక ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు టర్నింగ్ సర్కిల్ నందు పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ర్ష అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆదోని పట్టణంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తూ పుస్తకాలు మరియు దుస్తులు అని ప్రత్యేక ఫీజుల రుసుములను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆదోని పట్టణంలోని పాఠశాలలు పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని అన్నారు. పర్యవేక్షణ చేయాల్సినటువంటి విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రులను ఫీజుల రూపంలో నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా స్పెషల్ ఫీజు స్కూల్ డే ,అన్యువల్ డే అంటూ డబ్బే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆర్టీఈ చట్టాన్ని ఆదోని పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు జయకర్,కిరణ్,మహేష్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సర్వ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కి కృషిచేస్తా





మనగళం, నంద్యాల నంద్యాల ,గిద్దలూరు కు వెళ్ళే రహదారిలో ఉన్న సర్వ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కి కృషిచేస్తా అని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. శుక్రవారం ఆయనతో పాటు అర్ అండ్ బి అధికారి సుబ్బారాయుడు ,ఫారెస్ట్ అధికారులతో కలిసి మధ్యలో ఆగిన పనులను పరిశీలించారు.అంతకు ముందు సర్వ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ నంద్యాల,గిద్దలూరు కు వెళ్ళే మార్గంలో ఉండే సర్వ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. ఈ దేవాలయం శ్రీ కృష్ణ దేవరాయలు హయంలో నిర్మించిన దేవాలయం అని అన్నారు. పూర్వకాలంలో ఈ దేవాలయంలో నిత్యం పూజలు,అన్నదానాలు జరిగేవని పెద్దలు చెప్పేవారన్నారు. సర్వ నరసింహ స్వామి కృపా కటాక్షలతో ఎందరో కుటుంబాలు ఆనందంగా జీవనం సాగించారని అన్నారు.కాలక్రమేనా దేవాలయం అభివృద్ధి నోచుకోలేకపోయిందన్నారు. వైసిపి ప్రభుత్వం లో దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని అన్నారు.అప్పట్లో కాసింత పనులు మొదలు పెట్టారు కానీ మధ్యలోనే పనులు నిలిపివేశారన్నారు.సరైన సౌకర్యాలు లేకపోవడం, భక్తులు వచ్చిన పార్కింగ్,బోజన వసతి లేకపోవడంతో భక్తులు అరకొరగా రావడంతో దేవాలయం గర్భగుడి ఒకవైపు ప్రమాద పరిస్తితికి చేరుకుందని అన్నారు.నంద్యాల నుంచి కానీ గిద్దలూరు వైపు నుంచి కానీ వచ్చే భక్తులు తప్పని సరిగా ఇక్కడ కొబ్బరికాయ కొట్టి దేవుడికి నమస్కారం చేస్తారన్నారు. దేవాలయం అభివృద్ధి మధ్యలోనే ఆగిపోవడంతో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ దేవాలయం పరిసరాల్లో వజ్రాల కోసం దూర ప్రాంతాలనుంచి ప్రజలు వస్తారని అన్నారు. దేవాలయంలో అలనాటి శిల్పకళా నైపుణ్యం నేటికీ చెక్కు చెదరలేదన్నారు. దేవాలయం అభివృద్ధి చేయడానికి కొన్ని సమస్యలు గుర్తించాననీ అన్నారు. దేవాలయం అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. హిందూ దేవాలయాలు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# అమెజాన్‌లో క్రెడిట్ కార్డులపై బంపర్ ఆఫర్లు.. లింక్ చేసుకోవడం చాలా ఈజీ

మన గళం : భారతదేశంలో ఆన్‌లైన్ యాప్స్ ద్వారా కొనుగోళ్లు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ వంటి యాప్స్ ద్వారా ఆర్డర్స్ చేసే వారు పెరిగారు. గతంలో వస్తువులు ఇంటికి వస్తాయో? రావో? అనే అనుమానంతో క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్‌ను ఎంచుకునేవారు. క్రమేపి డిజిటల్ పేమెంట్స్ కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మన క్రెడిట్ కార్డును అమెజాన్ యాప్‌లో ఎలా లింక్ చేసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. దేశంలో డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడంతో ఎక్కువ మంది రోజువారీ అవసరాల కోసం ఆన్‌లైన్ షాపింగ్ నుంచి యుటిలిటీ బిల్లు చెల్లింపుల వరకు డిజిటల్ లావాదేవీల వైపు మొగ్గ చూపుతున్నారు. దీంతో క్రెడిట్ కార్డులు చాలా మందికి ప్రాధాన్యత ఉన్న చెల్లింపు సాధనంగా మారాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల ఖర్చుపై గిఫ్ట్స్, ఈఎంఐ ఎంపికలు, సురక్షిత చెల్లింపులు, ప్లాట్‌ఫారమ్‌లలో ఇబ్బంది లేని లావాదేవీల కారణంగా క్రెడిట్ కార్డుల చెల్లింపులు పెరిగాయి. ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై భారీ డిస్కౌంట్లు, జీరో ఈఎంఐ ఎంపికలతో పాటు అగ్ర బ్రాండ్లపై ఆకర్షణీయమైన డీల్స్ అందిస్తుంది. అయితే వీటి కోసం ముందుగా మీరు మీ క్రెడిట్ కార్డును మీ అమెజాన్ ఖాతాకు లింక్ చేసుకోవాలి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

2.

కార్పొరేట్ విషవలయంలో విద్య, వైద్యం


కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల విద్య –వైద్య సంస్థలను నిర్వహిస్తున్నాయి. వాటి నిర్వహణకు సరిపడా నిధులు మాత్రం కేటాయించడం లేదు. అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. భారతదేశంలో పథకాలకు కొదువ లేదు, పైసలకు కొరత లేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మారుస్తున్నారు. ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు మారుతున్నారు. కాని ప్రజల జీవితాలు మాత్రం మారడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ సగటు భారతీయుని ప్రాథమిక హక్కులైన కూడు–, గూడు–, గుడ్డతోపాటు విద్య–, వైద్యం–, ఆరోగ్యం సమకూర్చడంలో కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ పూరిత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నాయి. సమగ్ర విద్య వైద్య– ఆరోగ్య విధానాన్ని రూపొందించడంలోను, అమలు చేయడంలోను పూర్తిగా విఫలం చెందాయి. పూర్తి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఓట్లు దండుకోవడంలో, సీట్లు దక్కించుకోవడంలో కనబరిచిన శ్రద్ధాసక్తులలో పది శాతం కలిగి వున్నా 'అక్షర భారత్ ఆరోగ్య భారత్' నిర్మాణం జరిగి ఉండేది. దీని పర్యవసానమే విద్య –వైద్య రంగాలలో ప్రైవేటీకరణ,– కార్పొరేటీకరణ ప్రబలంగా పెరిగి పోయింది. విద్య వైద్య రంగంలో కార్పొరేట్ విషపోకడలు మొత్తం మానవాళి మనుగడకే ప్రమాదకరంగా పరిణమించాయి. సమస్యల సాలెగూళ్ళలో చిక్కి ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ప్రజాదరణ కోల్పోతున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెపుతున్న ప్రభుత్వాలు విద్య– వైద్య సంస్థల్లో నేటికీ కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదు. కమిటీలు, కమిషన్లు వేస్తూ కడుపు నింపని సంక్షేమ పథకాలతో కాలయాపన చేస్తూ మీనమేషాలు లెక్కపెడుతున్నాయి. చిత్తశుద్ధి లోపించిన ప్రభుత్వాల పనితీరు ప్రజల పాలిటి శాపంగా మారింది. లక్షలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు పోషక ఆహార లోపం, రక్తహీనత, కంటి, దంత, మూత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. సమాజ మనుగడకు విద్య, –వైద్యం,– ఆరోగ్యం అతి ప్రధానమైనవి. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడం ప్రజాస్వామిక ప్రభుత్వాల ప్రధాన లక్షణం. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గొప్పలు చెప్పుకుంటున్న భారత పాలక వర్గాలు ఆచరణలో దానికి భిన్నమైన వైఖరిని కలిగి వున్నాయి. భారత దేశంలో భూస్వాములు,– పెట్టుబడిదారులు ప్రైవేట్– కార్పొరేట్ శక్తులుగా ఎదిగి పాలక వర్గాలుగా అవతరించాయి. కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు పాలక వర్గ ప్రయోజనాలే ప్రథమ కర్తవ్యంగా అంతర్గత ఎజెండాను అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితోనే విద్య– వైద్య రంగాల్లో కార్పొరేటీకరణ విష ఫలాలనందించే వటవృక్షంగా పెరిగిపోయింది. కార్పొరేట్ యాజమాన్యాలు ప్రభుత్వ పాలక వర్గంలో కీలక భాగమై కూర్చున్నాయి. విధానాల రూపకల్పనలో, అమలులో చక్రం తిప్పుతున్నాయి. ఈ వర్గాలే సేవా రంగాలైన విద్య– వైద్య రంగాలను అత్యంత లాభసాటి వ్యాపారంగా మార్చాయి. ఈ వర్గాలే ప్రజలను కార్పొరేట్ రాజకీయాల వైపు మళ్లిస్తూ ఎన్నికల ప్రక్రియను, ప్రభుత్వాలను శాసిస్తున్నాయి. కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను, డాక్టర్లను కీలుబొమ్మల్లాగా మార్చుకున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్య– వైద్య సంస్థలమధ్య నెలకొన్న తీవ్రమైన అనారోగ్యకరమైన పోటీ కారణంగా స్వార్థం, అవినీతి అక్రమాలతో కూడిన తప్పుడు విధానాలకు పూనుకుంటున్నాయి. పారిశుధ్యం, తాగునీరు, మూత్ర శాలలు, భోజన శాలలు, వంట శాలలు, పక్కా భవనాలు, ప్రహరి నిర్మాణాలు, మురుగు కాల్వలు, ఈగలు, దోమలు, శిథిలావస్థలో వున్న భవనాలు, విద్యుత్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఫర్నీచర్, వైద్య పరికరాలు, మందులు తదితర మౌలిక వసతులు, సదుపాయాలు లేక ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ఆదరణ కోల్పోతున్నాయి. వీటికి తోడు అరకొర నిధుల కేటాయింపు, సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపం, అవినీతి, నిర్లక్ష్యం తదితర ప్రధాన సమస్యలు ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలను నిత్యం పట్టిపీడిస్తున్నాయి. సమస్యల వలయంలో చిక్కిన ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కోల్పోయాయి. ఒకప్పుడు విదేశీయులు, దోపిడీ దొంగల బీభత్సంతో ప్రజలు అభద్రత భావంతో బతికేవారు. నేడు విద్య వైద్యం అందక జీవితంపై భయంతో, బెంగతో, అభద్రతా భావంతో జీవనం సాగిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏండ్లుగా పాలక వర్గాల మోసపూరిత, కుట్ర బుద్ధితో విద్య–, వైద్య–, ఆరోగ్య, ఉపాధి అవకాశాలు సామాన్య ప్రజలకు అందకుండా పోయాయి. వలసలు, అప్పులు, ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఆకలి చావులైనా, ఆత్మహత్యలైనా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలి. నేడు దేశంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలు, కుల వృత్తిదారుల ఆత్మహత్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల మూలంగానే ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థపూరిత అనాలోచిత నిర్ణయాలు–, నిర్లక్ష్యాల మూలాలే నేటి ఆత్మహత్యలకు కారణాలు. ప్రజాద్రోహులు, పెట్టుబడిదారులు, కార్పొరేట్‌శక్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మమేకమవుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం. ప్రజలకు ఉపకరించే ప్రభుత్వ పథకాలను, లక్ష్యాలను నిర్వీర్యం చేస్తూ తమ వర్గ ప్రయోజనాలు కాపాడుకునే ప్రయత్నంలో భాగమే ఈ శక్తుల కలయిక. భారతదేశ ప్రజలు విజయానికి, విజయం తాలూకు ఫలాలను ఆస్వాదించడానికి మధ్య ఉన్న సంధికాలంలో ఉన్నారు. ప్రజల నోటి కాడి ముద్దను దళారులు గుంజుకునేందుకు ప్రభుత్వ విధానాలే దోహదం చేస్తున్నాయి. ప్రజాద్రోహులు, –రాజకీయ దళారులు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తున్నారు. విద్య–, వైద్యం–, ఉపాధి మొదలైన మౌలిక రంగాలలో విధానాలు రూపొందించడం,– అమలుపర్చడంలో ప్రజలు మరింత చైతన్యవంతమైన పోరాట స్ఫూర్తిని కలిగియుండాలి. విద్య వైద్య రంగాలలో కార్పొరేటీకరణ మానవజాతి మనుగడకే సమస్యగా తయారై ప్రజాజీవనానికి పెను సవాలుగా మారింది. ప్రజలందరికీ సమానమైన, నాణ్యమైన విద్య వైద్యం అందాలంటే వీటిని జాతీయాకరణ చేయడమే ఏకైక పరిష్కారం. విద్య– వైద్యం జాతీయాకరణ జరిగేంతవరకు, దోపిడీ, పీడన ఆగేంతవరకు అలుపెరగని పోరాటం చేయడమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం.

# ఏర్పాట్ల పరిశీలన



మనగళం శ్రీశైలం : ఆలయాలను దర్శించే భక్తుల సౌకర్యార్థం ఆయా విస్తృత ఏర్పాట్లు చేస్తూ, భక్తుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా దేవదాయశాఖ క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల తయారీ, అన్నప్రసాదవితరణ, పారిశుద్ధ్య నిర్వహణ మొదలైన ఏర్పాట్లకు సంబంధించి ప్రామాణిక నిర్వహణ విధానాలను రూపొందించింది. ఎస్.ఓ.పికి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రధానాలయాలలో ఏర్పాట్ల కల్పనను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు (మానిటర్ చేసేందుకు) పలువురు దేవదాయశాఖ అధికారులను ప్రత్యేకంగా నియమించింది. ఆయా ఆలయాలలో ఏర్పాట్లకు సంబంధించి పబ్లిక్ పర్ఫెక్షన్ సర్వే విధానం ద్వారా భక్తుల నుంచి రోజువారిగా అభిప్రాయాలను కూడా సేకరించబడుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం మొదలైన దేవస్థానాలలో ఆయా ఏర్పాట్లను పరిశీలనకు దేవదాయశాఖ శ్రీ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్, ప్రాంతీయ సంయుక్త కమీషనర్, మల్టీజోన్ –2, తిరుపతి వారిని పరిశీలకులుగా నియమించింది. తదనుగుణంగా ఈ రోజు శ్రీ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్ శ్రీశైలంలో ఆయా సౌకర్యాల కల్పనను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఆలయ ప్రాంగణము, క్యూలైన్లు, ప్రసాదాల విక్రయకేంద్రాలు, అన్నప్రసాదవితరణ, కల్యాణకట్ట, క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ మొదలైనవాటిని వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సంయుక్త కమీషనర్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయం మొదలైన చోట్ల అవకాశం మేరకు క్యూలైన్ వెడల్పులను పెంచే అంశాన్ని పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇంకా వారు మాట్లాడుతూ క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా యాత్రికులు బసచేసే దేవస్థానం సత్రాలు, కాటేజీలు, జనసమూహం ఎక్కువగా ఉండే ప్రధాన కూడళ్ళు, ప్రధానవీధులు మొదలైనచోట్ల ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించే విధంగా పారిశుద్ధ్య విభాగం చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం పారిశుద్ధ్య విభాగ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. అదేవిధంగా శౌచాలయాల నిర్వహణలో శుభ్రత ముఖ్యమన్నారు. క్షేత్రపరిధిలో పలుచోట్ల ఉండే శౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలన్నారు. రోజువారిగా భక్తులకు అందజేసే ఉచిత ప్రసాదాలు, విక్రయానికి అందుబాటులో ఉంచిన లడ్డు, పులిహోర ప్రసాదాలు రుచికరంగా ఉండేటట్లుగా శ్రద్ధకనబర్చాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణలో కూడా శుచీశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. అన్నప్రసాదాలు రుచికరంగా ఉండేవిధంగా పర్యవేక్షక సిబ్బంది నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తు సౌకర్యాల కల్పన పట్ల నిరంతరం ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయా విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు సౌకర్యాలను పర్యవేక్షిస్తూ తగు చర్యలు చేపడుతుండాలన్నారు. సౌకర్యాలు మెరుగుపరచడాన్ని ఆయా అధికారులు రోజువారి కార్యక్రమముగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. భక్తులకు సేవలందించే శివసేవకులకు ఈ విషయమై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమములో స్వయంగా తానే ఆయా అంశాలపట్ల శివసేవకులకు అవగాహన కల్పించడం జరగుతుందని కార్యనిర్వహణాధికారి వారు పేర్కొన్నారు. దేవదాయశాఖ వారు రూపొందించిన ఎస్.ఓ.పి అనుసరించి ఆయా ఏర్పాట్లన్నీ పకడ్బందీగా ఉండాలన్నారు. సౌకర్యాల కల్పనలో సిబ్బంది ఎవరూ కూడా అలసత్వం వహించకూడదన్నారు. తరువాత ఇరువురు అధికారులు పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి దేవస్థానం కల్పిస్తున్న వసతి, దర్శనం ఏర్పాట్లు, అన్నప్రసాదవితరణ, పారిశుద్ధ్యం మొదలైన అంశాల గురించి భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై భక్తులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# నిత్యకళారాధన - తోలుబొమ్మలాట



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (26.06.2025) శ్రీ వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో కథకులుగా వి. నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని రమణరావు, కొండమ్మ, రమణమ్మ, నాగేశ్వరరావు తదితరులు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (27.06.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.ఐద్వా కమిటీ

మన గళండోన్ మహిళలు ఉపాధి అవకాశాలు లేక వారి జీవితాలు దయనీయంగా తయారయ్యాయి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం, సిఐటియు నాయకులు చిన్న రహిమాన్,నక్కీ శ్రీకాంత్ కోరారు. శుక్రవారం పట్టణంలోని త్రివర్ణ కాలనీ నందు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు ఉపాధి అవకాశాలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారు తెలిపారు. అనేకమంది యువతులు ఉన్నత చదువులు అభ్యసించి చదివిన చదువులకు ఉద్యోగాలు రాక ఉపాధి అవకాశాలు దొరకక తల్లిదండ్రులు పడుతున్న బాధలను చూడలేక బాధలతో కుమిలిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారన్నారు. ఏదో ఒక ఉపాధి దొరక్కపోదా వారి కుటుంబాలు బాగుపడవా అన్న గంపెడు ఆశతో మహిళలు ఎదురు చూస్తున్నారని రాష్ట్రంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉన్నదని వారు తెలిపారు. అనంతరం త్రివర్ణ కాలనీ ఐద్వా నూతన కమిటీ అధ్యక్షులుగా తిమ్మలమ్మ, ఉపాధ్యక్షులుగా ఎరుకలి కవిత,కార్యదర్శిగా రాజకుమారి, సహాయ కార్యదర్శిగా బోయ లక్ష్మీదేవి, ట్రెజరరీగా ఆమనిలతోపాటు 11 మందిని





నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాలు లావణ్య, భారతి, కళావతి, సంధ్యా రాణి, నరసమ్మ, నర్సమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30లోపు ముగియాల్సిన ఆర్థిక కార్యకలాపాలు

దేశంలో ప్రతి నెలలో కూడా అనేక రకాల ఆర్థిక కార్యకలాపాలు జరుగుతుంటాయి. ఈ క్రమంలోనే ఈసారి జూన్ 30, 2025లోపు ఎలాంటి ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. వాటిని సకాలంలో పూర్తి చేయకపోతే ఏం జరుగుతుందనే విషయాలు తెలుసుకుందాం. దేశంలో ప్రతి నెలలో మాదిరిగా ఈసారి కూడా కొన్ని ఆర్థిక అంశాలు ఉన్నాయి. ఈ నెల మరికొన్ని రోజుల్లో పూర్తి కానున్న నేపథ్యంలో వాటి గురించి తెలుసుకోవడం ద్వారా ఇబ్బందులు లేకుండా ఉండవచ్చు. అయితే పన్ను చెల్లింపులు, రిటర్న్ దాఖలు, రిజిస్ట్రేషన్‌లు, ఇతర అవసరాలతో సంబంధం కలిగి ఉన్నాయి. అయితే ఈసారి ఏం ఉన్నాయనే విషయాలుఇక్కడ చూద్దాం. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ కింద నమోదు చేసుకున్న వ్యాపారాలు తమ నెలవారీ లేదా త్రైమాసిక రిటర్న్‌లను దాఖలు చేయాలి. జూన్ 2025కి సంబంధించిన జీఎస్‌టీ రిటర్న్‌లు, జీఎస్‌టీఆర్–1, జీఎస్‌టీఆర్–3బీ, ఇతర సంబంధిత ఫారమ్‌లు జూన్ 30, 2025 లోపు దాఖలు చేయాలి. ఈ గడువు పాటించడం వల్ల జరిమానాలు, వడ్డీ చెల్లింపులను నివారించవచ్చు. అలాగే జీఎస్‌టీ పోర్టల్ ద్వారా ఈ రిటర్న్‌లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చు. వ్యాపారులు తమ లావాదేవీలను సమీక్షించి ఖచ్చితమైన సమాచారాన్ని సమర్పించాలి. మే 2025 నెలకు సంబంధించిన ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్, ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ చెల్లింపులు జూన్ 7, 2025 నాటికి పూర్తి చేయాలి. అయితే, ఈ చెల్లింపులకు సంబంధించిన రిటర్న్‌లు జూన్ 30, 2025 లోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ రిటర్న్‌లు సరైన సమయంలో దాఖలు చేయడం వల్ల ఆలస్య రుసుమును తగ్గించుకోవచ్చు. టీడీఎస్ రిటర్న్‌లు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చాలా కీలకం. ఎందుకంటే ఇవి ఆయా వ్యక్తులు లేదా సంస్థల నుంచి తగ్గించిన పన్ను రికార్డులను నిర్వహిస్తాయి. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కింద నమోదు చేసుకున్న వారు మే 2025 నెలకు సంబంధించిన కంట్రిబ్యూషన్‌లను జూన్ 15, 2025 నాటికి చెల్లించాలి. అదనంగా, ఈఎస్ఐ రిటర్న్‌లు జూన్ 30, 2025 లోపు దాఖలు చేయాలి. ఈ కంట్రిబ్యూషన్‌లు ఉద్యోగుల సామాజిక భద్రతకు చాలా కీలకం. గడువు దాటితే జరిమానాలు విధించబడతాయి. కొన్ని రాష్ట్రాల్లో ప్రొఫెషనల్ ట్యాక్స్ చెల్లింపులు, రిటర్న్ దాఖలు జూన్ 30, 2025 నాటికి పూర్తి చేయాలి. ఈ గడువు ఆయా రాష్ట్ర నిర్దిష్ట నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి వ్యాపారులు, ప్రొఫెషనల్స్ స్థానిక చట్టాల గురించి తెలుసుకుని నిర్ణయించుకోవడం ఉత్తమం. కంపెనీల చట్టం 2013 ప్రకారం, ప్రైవేట్, పబ్లిక్ కంపెనీలు తమ వార్షిక రిటర్న్‌లు, ఆర్థిక స్టేట్‌మెంట్‌లను దాఖలు చేయాలి. ఆర్థిక సంవత్సరం ముగింపు (మార్చి 31, 2025) తర్వాత, ఈ దాఖలు సాధారణంగా జూన్ నెలలో గడువు ఉంటుంది. ప్రత్యేకించి ఆడిట్ పూర్తయిన కంపెనీలు ఈ గడువును పాటించడం వల్ల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ తో సమస్యలను నివారించుకోవచ్చు.

# మహిళల్లో ఆ సమస్యలను నివారించే సూపర్ ఫుడ్..

మన గళం నేటి కాలంలో చాలా మంది మహిళలు సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారం, ధూమపానం, మద్యపానం, ఒత్తిడి, హార్మోన్ల మార్పులు దీనికి ముఖ్య కారణాలు. అంతేకాకుండా సిస్ట్‌లు, థైరాయిడ్ వంటి అనేక సమస్యలు కూడా మహిళల గర్భధారణకు ఆటంకంగా మారుతున్నాయి. ప్రెగ్నెన్సీ సమస్యను తగ్గించుకోవాలంటే ధూమపానం, మద్యపానం మానేయడంతోపాటు ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ విధమైన జీవనశైలి మార్పులు గర్భధారణ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రముఖ పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మహిళల్లో గర్భధారణ సమస్యలను నివారించడానికి ఆహారంతో పాటు జీవనశైలిలో మార్పులు చాలా ముఖ్యమైనవి. ప్రధానంగా ఆహారంలో 4 సూపర్‌ఫుడ్‌లను చేర్చుకోవాలి. ఇవి హార్మోన్లను మార్చడం ద్వారా సంతానోత్పత్తిని పెంచడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. అరటిపండు సహజంగా సంతానోత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇందులో విటమిన్ -6 ఉంటుంది. ఇది హార్మోన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఈ పండు పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రభావవంతంగా ఉంటుంది. అలాగే చర్మ సంరక్షణకు మాత్రమే కాకుండా కుంకుమపువ్వు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలో కుంకుమ పువ్వుకు చాలా ప్రాముఖ్యత ఉంది. జాఫ్రిన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వంధ్యత్వాన్ని నివారిస్తుంది. సంతానోత్పత్తిని పెంచుతుంది. ఆయుర్వేదంలో నెయ్యికి చాలా ప్రాముఖ్యత ఉంది. వివిధ శారీరక సమస్యలకు చికిత్స చేయడానికి నెయ్యి మూలికా ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి సంతానలేమిని నివారించడానికి ఆహారంలో నెయ్యిని చేర్చుకోవాలి. జీడిపప్పు, బాదం, పిస్తాలు గర్భాశయ




సమస్యలను నయం చేయడంలో, సంతానలేమిని నివారించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ డ్రై ఫ్రూట్స్ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చుకోవాలి.

# రాత్రుళ్లు అన్నం బదులుగా చపాతీలు తింటున్నారా.?



మన గళం ఈ మధ్యకాలంలో చాలామంది యువతకు ఊబకాయం పెద్ద తలనొప్పిగా మారింది. దానికోసం తమ బరువును కంట్రోల్ చేయాలని శతవిధాల తాపత్రయపడుతుంటారు. అందుకోసం రాత్రిపూట అన్నం మానేసి మరీ చపాతీలు తినడం మొదలుపెడుతుంటారు. అయితే ఇలా ఉన్నఫలంగా వైట్ రైస్ బదులు రాత్రుళ్లు చపాతీలు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే క్రమంలో ఒక పూట పూర్తిగా రైస్ మానేసేకంటే.. అన్నం తక్కువ తిని.. చపాతీలు ఎక్కువ తీసుకోవడం బెటర్ అని డాక్టర్ల సూచన. అలాగే రాత్రుళ్లు వేడివేడి చపాతీలు తినే బదులు నిల్వ ఉన్న చపాతీలు తినడం ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు డాక్టర్లు. అప్పుడే వేడిగా వచ్చే చపాతీల్లో నూనె కంటెంట్ ఎక్కువ ఉంటుందని.. అలా కాకుండా నిల్వ ఉండే చపాతీలు, రోటీల్లో పోషకాలు ఎక్కువ ఉండటం వల్ల.. అవి తింటే బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు తగ్గిపోతాయన్నది వైద్యుల వాదన. అలాగే రక్తహీనతతో బాధపడుతున్నవారు కూడా చపాతీలు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చునని అంటున్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# గురక వేధిస్తుందా.?



మన గళం: గురక.. చాలా మందిని వేధించే సాధారణ సమస్య. చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొనే ఉంటారు. గురక సాధారణంగానే భావించినా ఇతర అనారోగ్య సమస్యలకు సైతం దారి తీస్తుందని వైద్యులు చెబుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా గురక మూర్ఛకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మూర్ఛ అనేది పుట్టుకతోనే వస్తుంది. అయితే గురక ఉన్న వారికి కూడా భవిష్యత్తులో మూర్ఛ వచ్చే అవకాశాలు ఉంటాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. మూర్ఛ రావడానికి పక్షవాతం, అధిక రక్తపోటు, మెదడులో కణితి వంటి రకరకాల అంశాలతో పాటు గురక కూడా ఒక కారణమని పరిశోధకులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా 60 ఏళ్ల తర్వాత మూర్ఛ రావడానికి కారణమని అంటున్నారు. నిద్ర పోతున్నప్పుడు కాసేపు శ్వాస ఆడకపోవటం (స్లీప్ అప్నియా), రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గటానికీ సంబంధం ఉంటున్నట్టు తేలింది. కొందరిలో నిద్రపోతున్న సమయంలో గొంతు వెనకాల భాగం వదులై శ్వాస మార్గానికి అడ్డుతగులుతుంది. ఈ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతుంది. రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గడంతో ఉక్కిరిబిక్కిరై బిగ్గరగా గురక పెడుతూ తిరిగి శ్వాస తీసుకుంటుంటారు. ఇదంతా మనకు తెలియకుండానే జరుగుతుంది. ఈ ప్రక్రియ పలు రకాల సమస్యలకు దారి తీస్తుంది. అందులో వృద్ధాప్యంలో మూర్ఛ రావడం కూడా ఒకటని నిపుణులు చెబుతున్నారు. నిద్రపోతున్న సమయంలో శ్వాసలో ఇబ్బందులు తలెత్తే వారికి మూర్ఛ వచ్చే అవకావాలు రెండింతలు పెరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. దీర్ఘకాలంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడం, ఆక్సిజన్ శాతం తగ్గడంతో మెదడులో మార్పులు తలెత్తే అవకాశముందని, మూర్ఛ రావడానికి ఇదే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందుకే గురక సమస్య వేధిస్తుంటే అందుకు సంబంధించి జాగ్రత్త పడాలని సూచిస్తున్నాం

# ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.

మన గళం : ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది. దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే.. గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌ను డిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.

# సత్తా చాటుతున్న దేశీయ కంపెనీల బ్రాండ్లు




మన గళం : బ్రాండ్ వాల్యూ విషయంలో మన దేశీయ కంపెనీలూ సత్తా చాటుతున్నాయి. ప్రస్తుతం భారత్‌లోని టాప్-100 కంపెనీల బ్రాండ్ వాల్యూ 23,650 కోట్ల డాలర్ల (సుమారు రూ.20.27 లక్షల కోట్లు) వరకు ఉంటుందని బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా సంస్థ ఒక నివేదికలో తెలిపింది. ఇందులో టాటా గ్రూప్ బ్రాండ్ విలువే 3,160 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.78 లక్షల కోట్లు) మేర ఉందని తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం టాటా గ్రూప్ బ్రాండ్ విలువ 10 శాతం పెరిగింది. బ్రాండ్ వాల్యూ 3,000 కోట్ల డాలర్లకు మించిన తొలి భారత పారిశ్రామిక గ్రూప్ కూడా టాటా గ్రూపేనని బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా తెలిపింది. బ్రాండ్ వాల్యూపరంగా టాటా గ్రూప్ తర్వాత ఇన్ఫోసిస్ (1,630 కోట్ల డాలర్లు), హెచ్‌డీఎఫసీ గ్రూప్ (1,420 కోట్ల డాలర్లు), ఎల్ఐసీ (1,360 కోట్ల డాలర్లు), రిలయన్స్ గ్రూప్ (980 కోట్ల డాలర్లు), ఎస్‌బీఐ గ్రూప్ (960 కోట్ల డాలర్లు), హెచ్‌సీఎల్ టెక్ (890 కోట్ల డాలర్లు), ఎయిర్‌టెల్ (770 కోట్ల డాలర్లు), ఎల్ అండ్ టీ గ్రూప్ (740 కోట్ల డాలర్లు), మహీంద్రా గ్రూప్ (720 కోట్ల డాలర్లు) వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దూకుడుగా అదానీ గ్రూప్ ఇక వేగంగా బ్రాండ్ వాల్యూ పెంచుకుంటున్న పారిశ్రామిక సంస్థల్లో అదానీ గ్రూప్ అగ్రస్థానంలో ఉంది. గత సంవత్సర కాలంలో ఈ గ్రూప్ బ్రాండ్ వాల్యూ 82 శాతం పెరిగింది. కంపెనీ ల పరంగా చూస్తే తాజ్ హోటల్స్, ఏషియన్ పెయింట్స్, అమూల్ ముందున్నాయి.


# పోకో ఎఫ్7 5జీ స్మార్ట్‌ఫోన్




మన గళం :స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ పోకో.. మార్కెట్లోకి సరికొత్త 5జీ స్మార్ట్‌ఫోన్ పోకో ఎఫ్7 విడుదల చేసింది. భారత్‌లోనే తొలిసారిగా 7,550 ఎంఏహెచ్ బ్యాటరీతో దీన్ని రూపొందించినట్లు సంస్థ ప్రొడక్ట్ మేనేజర్ సచిన్ దేవ్ వెల్లడించారు. సిలికాన్ కార్బన్‌తో కూడిన ఈ బ్యాటరీ దీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 4 చిప్‌సెట్, 6.83 అంగుళాల స్క్రీన్, 50 ఎంపీ సోనీ ఐమ్యాక్స్882 కెమెరాతో రెండు వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. 12 జీబీ రామ్, 256 జీబీ మెమరీతో కూడిన ఎఫ్ 7 ధర రూ.29,999గా ఉండగా 12 జీబీ రామ్ 512 జీబీ మెమరీతో కూడిన ఫోన్ ధర రూ.31,299గా ఉంది. జూలై 1న ఈ-కామర్స్ పోర్టల్ ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ ఫోన్‌ను విడుదల చేయనున్నట్లు సచిన్ తెలిపారు.

# గౌతమ్ ఆదానీ పుట్టిన రోజున భార్య ఏం చెప్పిందో తెలుసా?

మన గళం : అదానీ గ్రూప్ వ్యాపారం దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా విస్తరించి ఉంది. అలాగే ఈ గ్రూప్‌లోని 10 కంపెనీలు స్టాక్ మార్కెట్లో జాబితా చేయబడ్డాయి. వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ.. అదానీ గ్రూప్ చైర్మన్ దేశంలో రెండవ అత్యంత ధనవంతుడు అయిన గౌతమ్ అదానీ మంగళవారంతో 63 ఏళ్లు నిండాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య ప్రీతి అదానీ, కుమారులు కరణ్, జీత్ అదానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన విషయం తెలిసిందే. ఆయన భార్య అదానీతో ఒక చిత్రాన్ని షేర్ చేసి, ఆయనతో కలిసి నడుస్తున్నందుకు గర్వంగా వ్యక్తం చేయగా, కుమారుడు జీత్ అదానీ కూడా చిన్ననాటి ఫోటోను షేర్ చేసి 'హ్యాపీ బర్త్‌డే పప్పా' అని అన్నారు.




# ఇకపై ద్విచక్ర వాహనాలకూ టోల్ ఫీజు.. త్వరలో ప్రకటన..?



మన గళం : జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ద్విచక్ర వాహనాలకు టోల్ నుంచి మినహాయింపు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఇకపై టూవీలర్స్ కూడా టోల్ కట్టాల్సి ఉంటుందట. ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. త్వరలోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే ద్విచక్ర వాహనదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉంది.

# 10 లక్షల కోట్లు.. స్టాక్ మార్కెట్ల వరుస లాభాలతో పెరిగిన మదుపరుల సంపద



మన గళం : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు మధ్య తూర్పు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం సూచీలకు కలిసొచ్చింది. దీంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా బలపడటం కూడా ర్యాలీకి దోహదం చేశాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు మధ్య తూర్పు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం సూచీలకు కలిసొచ్చింది. దీంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా బలపడటం కూడా ర్యాలీకి దోహదం చేశాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా ఎగిసిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 83 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 1,000.36 పాయింట్లు లేదా 1.21 శాతం అందుకొని 83,755.87 పాయింట్లకు చేరుకున్నది. మరోసూచి నిఫ్టీ 304.25 పాయింట్లు లేదా 1.21 శాతం ఎగబాకి 25,549 పాయింట్లకు చేరుకున్నది. వరుసగా మూడు రోజులుగా సూచీలు కదంతొక్కడంతో మదుపరులు రూ.9.70 లక్షల కోట్ల వరకు సంపదను పోగేశారు. గత మూడు సెషన్లలో సెన్సెక్స్ 1,859.08 పాయింట్లు లేదా 2.27 శాతం లాభపడింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.9,70,200.71 కోట్లు పెరిగి రూ.4, 57,52,700.57 కోట్లకు చేరుకున్నది.

శనివారం
28 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మంచు విష్ణు 'కన్నప్ప'.. అంచనాలను అందుకున్న డ్రీమ్ ప్రాజెక్ట్!



మన గళం : మంచు విష్ణు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన 'కన్నప్ప' చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన నుంచే నిరంతరం వార్తల్లో నిలిచింది. ఈ సినిమా ప్రకటన నుంచే నిరంతరం వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా రెబల్ స్టార్ ప్రభాస్ రుద్ర పాత్రలో నటిస్తున్నారనే వార్తలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అక్షయ్ కుమార్ శివుడిగా, మోహన్‌లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రల్లో నటించడంతో ప్రేక్షకుల ఆసక్తి రెట్టింపయ్యింది. అయితే ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌తో దూసుకుపోతుంది. ప్రీమియర్ల నుంచే కన్నప్పకు మంచి రివ్యూలు వచ్చాయి. తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాథుడి పాత్రలో తనదైన నటనతో ఆకట్టుకున్నారు. మంచు మోహన్ బాబు మహాదేవ శాస్త్రిగా తన మార్క్ డైలాగ్ డెలివరీతో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ కూడా తన పాత్రను చక్కగా పోషించారు. ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా రెబల్ స్టార్ ప్రభాస్ నిలిచారు. కీలకమైన 40 నిమిషాల ఎపిసోడ్‌లో ప్రభాస్ నటన సినిమాను నిలబెట్టిందని చెబుతున్నారు. ప్రభాస్ చెప్పిన పెళ్లి డైలాగ్‌కు థియేటర్లలో నవ్వులు వెల్లివిరిశాయి. ఇక క్లైమాక్స్‌లో శివుడికి తన కన్ను దానం చేసే సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఈ సన్నివేశంలో మంచు విష్ణు నటన ప్రేక్షకులను కంటతడి పెట్టించిందని అంటున్నారు. పాటలు, నేపథ్య సంగీతం మెచ్చుకోదగ్గ స్థాయిలో ఉన్నాయి. నిర్మాణ విలువలు బాగున్నాయని, వీఎఫ్‌ఎక్స్ కూడా పర్వాలేదని విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తంగా 'కన్నప్ప' చిత్రం ప్రేక్షకులను భావోద్వేగాలకు గురిచేయడం ఖాయమని తెలుస్తోంది.






# ఐకానిక్ సాంగ్ రీ క్రియేట్.. 'ఛయ్యా ఛయ్యా' పాటకు స్టెప్పులేసిన మలైకా అరోరా



మన గళం : 'చల్ ఛయ్యా.. ఛయ్యా'.. 'చల్ ఛయ్యా.. ఛయ్యా' అనే పాట గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఈ పాట 90స్‌లో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఒక ఊపు ఊపేసింది. బాలీవుడ్ కథానాయకుడు షారుక్ ఖాన్, మనీషా కోయిరాలా జంటగా నటించిన 'దిల్ సే' చిత్రంలోనిదే ఈ పాట. మణిరత్నం తెరకెక్కించిన ఈ చిత్రంలో మలైకా ఆరోరా ఈ ప్రత్యేక గీతంలో తన డ్యాన్స్‌తో కుర్రకారుని ఉర్రూతలూగించింది. అయితే ఇదే పాటను ఇప్పుడు రీ క్రియేట్ చేసింది మలైకా ఆరోరా. తన ఎక్స్ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఒక బర్త్‌డే పార్టీని ఏర్పాటు చేయగా.. ఈ పార్టీలో 'చల్ ఛయ్యా.. ఛయ్యా' పాటకు అదిరిపోయో స్టెప్పులేసింది మలైకా. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.


# ఆస్కార్ అకాడమీలో కమల్‌తో పాటు ఆ హీరోకి కూడా చోటు..






మన గళం లోకనాయకుడు కమల్ హాసన్‌తో పాటు బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా అరుదైన గౌరవం అందుకున్నారు. అంతర్జాతీయంగా భారతీయ సినిమా ప్రతిష్టను పెంచుతూ ప్రముఖ నటులు కమల్ హాసన్, అయుష్మాన్ ఖురానా ఆస్కార్ అకాడమీ సభ్యులుగా ఎంపికయ్యారు. 'ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' తాజాగా విడుదల చేసిన 2025 సభ్యత్వ జాబితాలో వీరిద్దరికీ చోటు దక్కింది. ఇకపై ఆస్కార్ అవార్డుల తుది నామినేషన్ల ఎంపికలో వీరు ఓటింగ్ హక్కుతో భాగస్వాములవుతారు. భారతీయ సినీ రంగానికి ఇది మరింత గౌరవాన్నితీసుకురావడమే కాకుండా, ఈ ఇద్దరు నటుల ప్రతిభకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు దక్కింది. ఈ ఏడాది సభ్యత్వానికి ఎంపికైన వారిలో కమల్, అయుష్మాన్‌తో పాటు ప్రముఖ దర్శకురాలు పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా ఉన్నారు. మొత్తం 534 మందికి సభ్యత్వ ఆహ్వానం అందగా, అందులో 19 విభాగాలకు చెందిన నిపుణులకు చోటు దక్కింది. కొత్తగా ఆహ్వానం పొందిన వారిలో 41 శాతం మహిళలు ఉన్నారు. వచ్చే సంవత్సరం మార్చి 15న ఆస్కార్ అవార్డు వేడుక జరగనుండగా, జనవరి 12 నుండి 16 మధ్య నామినేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు. వాటి పరిశీలన అనంతరం తుది నామినేషన్‌ల జాబితాను జనవరి 22న ప్రకటించనున్నారు. అయితే కమల్ హాసన్ వంటి లెజెండరీ నటుడితో పాటు యంగ్ హీరో ఆయుష్మాన్ ఖురానా ఆస్కార్ కుటుంబంలో చేరడం గర్వకారణం అని భారతీయులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇక కమల్ హాసన్ రీసెంట్‌గా థగ్ లైఫ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా పలు వివాదాలలో కూడా చిక్కుకుంది. కర్ణాటలో చిత్రం విడుదల కాలేదు. మిగతా చోట మూవీకి నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. నాయకుడు చిత్రం తర్వాత కమల్– మణిరత్నం కాంబోలో రూపొందిన ఈ చిత్రం డిజాస్టర్ కావడంతో ఫ్యాన్స్ చాలా అప్‌సెట్ అయ్యారు. మూవీ రిజల్ట్ విషయంలో స్పందించిన మణిరత్నం క్షమాపణలు తెలియజేశాడు.

# నిధి అగర్వాల్‌కు వింత అలవాటు



మన గళం టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న హీరోయిన్ నిధి అగర్వాల్. ఇప్పటివరకు నటించిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. కేవలం ఇస్మార్ట్ శంకర్ సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మెప్పించింది. అయినప్పటికీ ఈ బ్యూటీకి వరుస స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయి. తాజాగా తన లైఫ్ స్టైల్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇంతకీ ఏం చెప్పిందంటే.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. కెరీర్ మొదటి నుంచి ఈ అమ్మడు నటించిన చిత్రాలన్ని బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయాయి. కానీ రామ్ పోతినేని సరసన ఈ బ్యూటీ నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా మాత్రమే హిట్టయ్యింది. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించినప్పటికీ సరైన బ్రేక్ రాలేదు. కానీ ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా అగ్ర హీరోల సినిమాల్లో ఛాన్సులు కొట్టేసింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ జోడిగా రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రంలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. కానీ ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా అగ్ర హీరోల సినిమాల్లో ఛాన్సులు కొట్టేసింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ జోడిగా రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రంలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు ఫుల్ యాక్టివ్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా తన ఫాలోవర్లతో చిట్ చాట్ నిర్వహించింది. ఈ క్రమంలోనే తనకు ప్రతి రోజూ రాత్రి మర్డర్ మిస్టరీ సినిమాను చూస్తానని.. కొత్త కంటెంట్ దొరకడం లేదని.. ప్లీజ్ తనకు కొన్ని సూచనలు ఇవ్వండి అంటూ రాసుకొచ్చింది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు ఫుల్ యాక్టివ్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా తన ఫాలోవర్లతో చిట్ చాట్ నిర్వహించింది. ఈ క్రమంలోనే తనకు ప్రతి రోజూ రాత్రి మర్డర్ మిస్టరీ సినిమాను చూస్తానని.. కొత్త కంటెంట్ దొరకడం లేదని.. ప్లీజ్ తనకు కొన్ని సూచనలు ఇవ్వండి అంటూ రాసుకొచ్చింది. మర్డర్ మిస్టరీ సినిమా ఏ భాష అయిన సరే చేస్తానని తన ట్విట్టర్ ఖాతాలో రాసుకొచ్చింది. దీంతో ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ట్వీట్ నెట్టింట వైరలవుతుండగా.. నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. తెలుగులో ఇటీవల విడుదలైన సినిమాలు చూడాలని చెబుతున్నారు. ఇటీవల నిజ జీవితంలో జరిగిన మేఘాల హానీమూన్ కేసు, తేజేశ్వర్ మర్డర్ కేసు గురించి చదవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. మర్డర్ మిస్టరీ సినిమా ఏ భాష అయిన సరే చేస్తానని తన ట్విట్టర్ ఖాతాలో రాసుకొచ్చింది. దీంతో ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ట్వీట్ నెట్టింట వైరలవుతుండగా.. నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు.



## ప్లేయర్స్ రూమ్‌కు గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకువచ్చిన శిఖర్ ధావన్

మన గళం ఇండియా ఏ జట్టుతో 2006లో ఆస్ట్రేలియాలో టూర్ చేస్తున్న సమయంలో.. ప్లేయర్స్ రూమ్‌కు గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకువచ్చినట్లు శిఖర్ ధావన్ చెప్పాడు. తన ఆటోబయోగ్రఫీలో ఈ విషయాన్ని తెలిపాడు. తాజాగా ఆ బుక్ రిలీజైన విషయం తెలిసిందే. ఫీల్డ్‌లో ఎప్పుడూ సరదాగా ఉండే ఆ క్రికెటర్.. ఎలా తన రూమ్‌కు ఇష్టపడిన అమ్మాయిని తీసుకువచ్చాడో వెల్లడించాడు. రోహిత్ శర్మతో రూమ్ షేర్ చేసుకున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఆస్ట్రేలియా టూర్ సమయంలో ఓ అమ్మాయితో ధావన్ ప్రేమాయణం సాగించాడు. అయితే క్రీజ్‌లో లేనప్పుడు రూమ్‌కు ఆ అమ్మాయిని తీసుకువచ్చేవాడు. ఆ టైంలో రోహిత్ శర్మ కొంత ఇబ్బందికి గురయ్యేవాడట. నిద్ర పోనివ్వవా అంటూ రోహిత్ ఆగ్రహానికి గురయ్యేవాడని శిఖర్ తన బుక్‌లో రాశాడు. డేటింగ్ రిలేషన్ గురించి టీమ్‌లో అందరికీ తెలిసిపోయిందని, దాంట్లో జట్టు సభ్యులు ఆమెను చూసేందుకు వచ్చేవారన్నాడు. చాలా అందంగా ఉంటుందని, సడెన్‌గా లవ్‌లో పడిపోయానని, తాను నా కోసమే పుట్టిందన్న భావన వచ్చిందని, పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు కూడా ధావన్ తెలిపాడు. ప్రతి రోజు మ్యాచ్ ముగిసిన తర్వాత ఆ అమ్మాయి వద్దకు వెళ్లి కలిసేవాడినని, ఓ రోజు డిన్నర్‌కు వెళ్తున్న సమయంలో ఆమె రూమ్‌కు వచ్చిన



విషయాన్ని తెలుసుకున్న జట్టు సభ్యులు తన వెంటపడినట్లు ధావన్ తెలిపాడు. చేతుల్లో చేయి వేసి నడుస్తున్న సమయంలో.. సీనియర్ సెలెక్టర్ కూడా ఇద్దర్నీ చూసేసినట్లు గుర్తు చేశాడు. ఇండియా తరపున ధావన్ 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20లు ఆడాడు. వన్డేల్లో ధావన్ 44 సగటుతో 6793 రన్స్ చేశాడు. దాంట్లో 17 సెంచరీలు, 39 ఫిఫ్టీలు ఉన్నాయి. టెస్టుల్లో అతను 2315 రన్స్ చేశాడు. ఏడు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## ఏషియన్ స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్స్‌లో మూడు స్వర్ణాలు

మన గళం : మలేషియాలో జరిగిన రెండో ఏషియన్ స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ అదరగొట్టింది. మూడింటికి మూడు విభాగాల్లోనూ స్వర్ణాలు గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. గురువారం జరిగిన ఫైనల్స్ పోటీలలో పురుషుల, మహిళల, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో భారత ఆటగాళ్లు ప్రత్యర్థులను చిత్తుచేసి పసిడి ప్రదర్శనలు నమోదుచేశారు. పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్ ద్వయం అభయ్ సింగ్-వెలవన్ సెంథిల్‌కుమార్.. 2-1 (9-11, 11-5, 11-5)తో పాకిస్థాన్ జోడీ నూర్ జమన్-నాసిర్ ఇక్బాల్‌ను ఓడించింది. తొలి సెట్ కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకున్న భారత జోడీ.. వరుస సెట్లతో పాక్ ఆటగాళ్లను చిత్తుచేసింది. ఆ తర్వాత జరిగిన మహిళల డబుల్స్‌లో సీనియర్ ప్లేయర్ జ్యోత్స్న చిన్నప్ప.. 17 ఏండ్ల అమ్మాయి అన్హాత్ సింగ్‌తో కలిసి 2-1 (8-11, 11-9, 11-10)తో అమని-జిన్ యింగ్ (మలేషియా)



ద్వయాన్ని మట్టికరిపించింది. 35 నిమిషాల్లోనే ఈ పోరు ముగిసింది. ఇక చివరగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో అభయ్-అన్హాత్ జంట.. 2-0 (11-9, 11-7)తో రేచల్ ఆర్నాల్డ్-అమీషెన్రాజ్ చందరన్ (మలేషియా)పై అలవోక విజయం సాధించారు. అభయ్, అన్హాత్ రెండు విభాగాల్లో (పురుషుల, మహిళల డబుల్స్‌లో)నూ స్వర్ణాలు సాధించడం గమనార్హం.

## కిరణ్, సూర్య పతక జోరు..




మన గళం తెలంగాణ షూటింగ్ టోర్నీ గచ్చిబౌలి సాట్స్ షూటింగ్ రేంజ్ వేదికగా జరుగుతున్న 11వ తెలంగాణ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో లైశా కిరణ్, సూర్యకృష్ణ పతక జోరు కనబరిచారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతున్న టోర్నీలో మహిళల విభాగంలో లైశా కిరణ్ ఏడు పతకాలతో సత్తాచాటింది. ప్రత్యర్థి షూటర్లకు దీటైన సవాల్ విసురుతూ పతక ధమాకా కొనసాగించింది. పురుషుల కేటగిరీలో సూర్యకృష్ణ రెండు స్వర్ణాలు సహా ఐదు పతకాలతో ఆకట్టుకున్నాడు. మరోవైపు సంగెం తాన్సి ఏడు పతకాలు, నాగసాయి తరుణ్ నాలుగు స్వర్ణాలు సహా ఐదు పతకాలు, ట్రాప్, డబుల్ ట్రాప్ ఈవెంట్లలో జయగురు సింహ రెండు పసిడి పతకాలు కైవసం చేసుకున్నాడు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పతక విజేతలను స్పీకర్ ప్రసాద్, టీవోఏ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, టీఆర్ఏ అధ్యక్షుడు అమిత్‌సంఘి అభినందించారు.

## నాలుగేండ్ల తర్వాత జట్టులోకి ఆర్చర్

మన గళం వచ్చే నెల 2 నుంచి ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్‌తో జరగాల్సి ఉన్న రెండో టెస్టుకు ముందు ఇంగ్లండ్ తమ జట్టులో స్వల్ప మార్పులు చేసింది. ఆ జట్టు స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్‌ను రెండో టెస్టుకు గాను జట్టులోకి తీసుకుంది. నాలుగేండ్ల తర్వాత ఆర్చర్ టెస్టు జట్టులోకి రావడం గమనార్హం. చివరిసారిగా అతడు 2021లో భారత్‌తోనే టెస్టు ఆడాడు. ఆ తర్వాత వరుసగా గాయాలబారిన పడ్డ ఆర్చర్.. ఇటీవలే కౌంటీ చాంపియన్‌షిప్‌లో ససెక్స్ తరపున ఆడాడు. అయితే తుది జట్టులో ఆర్చర్ ఉంటాడా? లేదా? అన్నది త్వరలో తేలనుంది.



## రెండో టెస్ట్‌కు బుమ్రా దూరం



మన గళం న్యూఢిల్లీ: రెండో టెస్ట్ ముందు భారత జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా ఉంది. టీమిండియా ఎంతో ఆధారపడిన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు దూరమవుతాడన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. తొలి టెస్ట్‌లో మిగతా పేసర్లు విఫలమైనా బుమ్రా ఒంటరి పోరాటం చేశాడు. అయితే, పనిభారం నిర్వహణలో భాగంగా బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు బుమ్రాకు విశ్రాంతినివ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్టు సమాచారం. దీంతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్‌కు అతడు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే, లీడ్స్‌లో అనూహ్యంగా ఓటమిపాలైన భారత్.. పుంజుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత మాజీ ఆటగాడు రవిశాస్త్రి చెప్పాడు. బుమ్రాకు విశ్రాంతినిస్తే భారత్ 0-2తో వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించాడు. 'ఈ సిరీస్‌లో మూడు టెస్టులు మాత్రమే ఆడతానని బుమ్రా చెప్పాడు. కానీ, అవి ఏవేవో చెప్పలేదు. ఒకవేళ రెండో మ్యాచ్‌కు దూరమైతే.. లార్డ్స్ టెస్ట్‌లో కచ్చితంగా ఆడాలనుకొంటాడు. అయితే, బర్మింగ్‌హామ్‌లో బుమ్రా బరిలోకి దిగకపోతే భారత్ 0-2తో వెనుకబడుతుంది. టీమిండియా పోటీలో ఉండాలంటే మాత్రం బుమ్రా ఆడితీరాల'ని శాస్త్రి చెప్పాడు. ఇంగ్లండ్ బౌలింగ్ బలహీనంగా ఉండడంతోపాటు ఆ టీమ్‌ను గాయాల బెడద వెంటాడుతోందన్నాడు. వీటిని అవకాశాలుగా మలచుకొని భారత్ పంచ్ ఇవ్వాలని సూచించాడు. అలా జరగాలంటే టీమ్‌లో బుమ్రా ఉండాలని అన్నాడు.

## ఢిల్లీ ఫ్రీస్టయిల్ చెస్‌కు స్పాన్సర్లు కరవూ

మన గళం న్యూఢిల్లీ: స్పాన్సర్లు ముందుకు రాకపోవడంతో భారత్‌లో జరగాల్సిన ప్రతిష్ఠాత్మక ఫ్రీస్టయిల్ చెస్ టోర్నమెంట్ తరలి పోనుంది. ఈ భారత అంచె టోర్నమెంట్ సెప్టెంబరు 17 నుంచి 24 వరకు ఇక్కడ జరగాల్సి ఉంది. కానీ ఈ టోర్నీని స్పాన్సర్ చేసేందుకు దేశంలోని ఏ సంస్థా ముందుకు రాలేదట. దీంతో వరల్డ్ నెం.1 మాగ్నస్ కార్ల్‌సన్ ఆటను ప్రత్యక్షంగా చూడాలన్న భారత చెస్ అభిమానులకు నిరాశే మిగలనుంది. వివిధ అంచెలలో నిర్వహించే ఫ్రీస్టయిల్ చెస్ చాంపియన్‌షిపలో..మూడు అంచెలు ముగిశాయి. కార్ల్‌సన్ 65 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి (16) ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. ఢిల్లీలో జరగాల్సింది నాలుగో అంచె టోర్నమెంట్.



## విశాఖ ఇండస్ట్రీస్ కేసులో హెచ్‌సీఏకు ఎదురుదెబ్బ

మన గళం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో వ్యాపార ప్రకటనల హక్కులకు సంబంధించి విశాఖ ఇండస్ట్రీసతో జరిగిన ఒప్పందం విషయంలో హైదరాబాద్ క్రికెట్ సంఘానికి (హెచ్‌సీఏ) ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ ఇండస్ట్రీస్‌తో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయనందుకు హెచ్‌సీఏ రూ.25 92 కోట్లు చెల్లించాలని, ఈ మొత్తం చెల్లించే వరకు 18 శాతం వడ్డీ లెక్కగట్టాలని అర్బిట్రేషన్ అవార్డు జారీ అయింది. ఈ అవార్డును హెచ్‌సీఏ 2016లో కమర్షియల్ కోర్టులో సవాల్ చేయగా 2024లో కమర్షియల్ కోర్టు హెచ్‌సీఏ పిటిషన్‌ను కొట్టేసింది. కమర్షియల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ హెచ్‌సీఏ హైకోర్టులో అప్పీల్ చేసింది. కాగా హైకోర్టులో సైతం హెచ్‌సీఏకు ఎదురుదెబ్బ తగిలింది. హెచ్‌సీఏకు వ్యతిరేకంగా జారీ అయిన అర్బిట్రేషన్ అవార్డును హైకోర్టు సమర్థించింది. హెచ్‌సీఏ ఏ దశలోనూ న్యాయబద్ధంగా ఆట ఆడలేదని.. కనీసం అవార్డుకు




సంబంధించిన చట్టబద్ధమైన సెక్యూరిటీ డిపాజిట్ కూడా చేయలేదని హైకోర్టు తప్పుబట్టింది. హెచ్‌సీఏ క్రీడాస్ఫూర్తిలేని తన అసలు రంగును బయటపెట్టిందని హైకోర్టు వ్యాఖ్యానించింది.

## జాతీయ కబడ్డీ పోటీలకు శిరీష



మన గళం గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండకు చెందిన విద్యార్థిని శిరీష జాతీయ స్థాయి కబడ్డీ టోర్నీకి ఎంపికైంది. ఈనెల 28 నుంచి జూలై ఒకటో తేదీ వరకు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరగనున్న అండర్-18 నేషనల్ టోర్నీలో ఆమె తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నది. ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు కబడ్డీ అకాడమీలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి ఆమె.. జాతీయ టోర్నీకి ఎంపికైంది. రంగారెడ్డి జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఆమె ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పుష్పావతి, జలపతి వెంకటేశ్‌గౌడ్ దంపతుల కుమార్తె అయిన శిరీష చిన్ననాటి నుంచి క్రీడల్లో ప్రతిభ చాటుతూ గౌలిదొడ్డిలోని సీవోఈలోని అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నది.

## బుమ్రా లేకుండానే బరిలోకి.. ఒక్క సెషన్‌తో ఫుల్ క్లారిటీ!

మన గళం : లీడ్స్ టెస్ట్‌లో భారత జట్టు ఓటమి అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఒకటి, రెండు కాదు.. టీమిండియా నుంచి ఏకంగా 5 సెంచరీలు నమోదయ్యాయి. అయినా ఆ పోరులో గిల్ సేనకు పరాజయం తప్పలేదు. దీంతో ఈ సిరీస్ పోయినట్లేనా అనే అనుమానాలు వస్తున్నాయి. ఇంత బాగా ఆడినా గెలవకపోతే ఎలా అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇదే తరుణంలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాను ఆడిస్తారా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జోరుగా సాగుతున్న ఈ చర్చపై ఎట్టకేలకు కొంత స్పష్టత వచ్చింది. అసలేం జరిగిందంటే.. గాయం నుంచి కోలుకొని ఇటీవలే రీఎంట్రీ ఇచ్చిన బుమ్రా.. ఇంగ్లండ్‌తో పూర్తి సిరీస్ ఆడలేనని ముందే చెప్పేశాడు. సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ అతడ్ని జాగ్రత్తగా వాడుకుంటామని మాట ఇచ్చాయి. కానీ తొలి టెస్ట్‌లో బుమ్రాతో దాదాపుగా 50 ఓవర్లు బౌలింగ్ చేయించారు. దీంతో ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతడ్ని ఆడిస్తారా? విశ్రాంతి ఇస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ బుమ్రా ఆడకపోతే అతడి స్థానంలో ఎవర్ని రీప్లేస్ చేస్తారనే చర్చలు ఊపందుకున్నాయి. అయితే మొదటి మ్యాచ్‌లో ఓడినందున బుమ్రాను తప్పక ఆడిస్తారనే కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో శుక్రవారం జరిగిన భారత ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా పాల్గొనకపోవడం హాట్ టాపిక్‌గా మారింది. అతడితో పాటు మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా నెట్ సెషన్‌కు రాకపోవడం కొత్త చర్చకు దారితీసింది. రెండో టెస్ట్‌కు ముందు నిర్వహించిన ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా-ప్రసిద్ధ్ పాల్గొనలేదని తెలుస్తోంది. వీళ్లిద్దరూ తప్ప మిగతా జట్టు మొత్తం నెట్ సెషన్‌లో చెమటలు చిందించారట. స్పీడ్‌స్టర్ మహ్మద్ సిరాజ్ బౌలింగ్ ప్రాక్టీస్ చేయడమే గాక చాలా సేపు బ్యాటింగ్ సాధన కూడా చేశాడట. పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ఆకాశ్‌దీప్‌తో కోచ్ గంభీర్ ఎక్కువగా బౌలింగ్ చేయించాడట. వీళ్లతో బంతులు వేయించడమే గాక గౌతీ-గిల్ మాట్లాడుతూ కనిపించారని సమాచారం. దీంతో రెండో టెస్ట్‌లో సిరాజ్ ప్రధాన పేసర్‌గా బాధ్యతలు చేపడతాడని.. అర్ష్‌దీప్-ఆకాశ్‌దీప్ టీమ్‌లోకి ఎంట్రీ ఇవ్వడం ఖాయమని వినిపిస్తోంది. ఒక్క ప్రాక్టీస్ సెషన్‌తో బుమ్రా ఆడడనే విషయం చెప్పకనే చెప్పేశారని నెటిజన్స్ అంటున్నారు.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310